ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి

చార్మినార్: బీజేపీనాయకులు ప్రజా సమస్యల పరిష్కారంలో ఇతర పార్టీలకన్నా ముందుండాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ప్యారసాని వెంకటేష్ అన్నారు. నూతనంగా నియమితులైన పత్తర్ గట్టి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వొడెల సత్యనారాయణ, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు సంతోష్ ముదిరాజ్‌కు చార్మినార్ అసెంబ్లీ కన్వీనర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో సోమవారం అభినందన కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. పాతబస్తీలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. బీజేపీ కిసాన్ మోర్చా జనరల్ సెక్రటరీ శ్రీధర్‌యాదవ్, నాయకులు ఆర్.దేవేందర్, మాణిక్యం పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు



చార్మినార్: మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం తిరుమలను సందర్శించి వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. గాజుల అంజయ్య–చంద్రకళ కుటుంబ సభ్యులతో పాటు బేలా ముత్యాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు పాటిల్ సదానంద యాదవ్, ప్రముఖ బిల్డర్ కోటిరెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

నేరస్తులు జీవన విధానాన్ని మార్చుకోవాలి



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీఎస్పై రఫీయుద్దీన్

గోల్కొండ: వివిధ క్రిమినల్ కేసుల్లో నిందితులుగా ఉన్న వారు, జైలు శిక్ష పడ్డ వారు తమ జీవన విధానాన్ని మార్చుకోవాలని గోల్కొండ డీఎస్పై రఫీయుద్దీన్ అన్నారు. సోమవారం గోల్కొండ పోలీస్‌స్టేషన్‌లో ఆయన వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వారికి, రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేరాలు చేయడం ఆ తర్వాత వారికి శిక్షలు పడడం జరుగుతూనే ఉంటుందని, అయితే నేరస్తుల కుటుంబసభ్యులపై దీన్ని ప్రభావం ఎంతో ఉంటుందన్నారు.

'ఉస్మానియా వద్దు.. పోలీస్ గ్రౌండ్స్ ముద్దు'



పతంగులను పంపిణీ చేసిన కేడీ ధినేష్

అఫ్జల్‌గంజ్: ఉస్మానియా వద్దు..పోలీస్ గ్రౌండ్ ముద్దు అంటూ స్టిక్కర్లతో కూడిన పతంగులను పంపిణీ చేశారు. గోషామహల్ చాక్నవాడిలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ కేడీ.ధినేష్‌ల ఆధ్వర్యంలో ఈ పతంగుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేడీ.ధినేష్ మాట్లాడుతూ..పార్టీలకు అతీతంగా అన్నివర్గాల వారు గోషామహల్ గ్రౌండ్స్‌లో ఉస్మానియా ఆసుపత్రి నిర్మించకుండా పోరాటం చేస్తున్నామన్నారు. పురుషోత్తమ్, సోమశేఖర్ కురుమ, జగత్ పహిల్వాన్, డి.గోపాల్‌రావు, శేషాద్రి, శంకర్ పాల్గొన్నారు.

మర్రి చెన్నారెడ్డికి ఘన నివాళి



నివాళులర్పిస్తున్న టీపీసీసీ కార్యదర్శి మణి లాల్‌షా తదితరులు

అబిడ్స్: దివంగత మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి టీపీసీసీ కార్యదర్శి మణిలాల్‌షా, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మర్రి ఆదిత్యారెడ్డి, ప్రేమలత అగర్వాల్, భాస్కర్, బాబురావు, కృష్ణకుమార్, హరితిలక్ సింగ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

'బీజేపీకి ఆదరణ పెరుగుతోంది'

లంగర్‌హౌస్: కార్వాన్ నియోజకవర్గంలో బీజేపీ బలియంగా ఉందని కార్వాన్ నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి అమర్‌సింగ్ అన్నారు. లంగర్‌హౌస్, గోల్కొండ డివిజన్లకు అధ్యక్షులుగా నియమితులైన డి.శ్రీకాంత్‌రావు, జి.సతీష్ సోమవారం ఆయనను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా అమర్‌సింగ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో బీజేపీకి ప్రజల ఆదరణ పెరుగుతోందని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నియోజకవర్గంలో బీజేపీ గెలవడం, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.



సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో..

సంక్రాంతి సందడి

చార్మినార్: పాతబస్తీలో సంక్రాంతి సంబరాలు జోరందుకున్నాయి. సోమవారం తెల్లవారుజామున భోగి మంటలు వేసి సందడి చేశారు. చిన్నారులు, యువకులు పతంగులను ఎగురవేస్తూ మతసామరస్యానికి చిహ్నంగా నిలుస్తున్నారు. రంగురంగుల పతంగులు మార్కెట్లోకి రావడంతో వాటిని ఖరీదు చేయడంలో యువకులు ఉత్సాహం చూపించారు.

గోల్కొండలో..

గోల్కొండ: బస్తీలు, కాలనీల్లో సంక్రాంతి సందడి నెలకొంది. పార్కులు, ఖాళీ ప్రదేశాల్లో యువకులు పతంగులు ఎగరవేస్తూ సందడి చేయగా ఇళ్ల ముందు మహిళలు అందమైన ముగ్గులు వేసి అందరిని ఆకట్టుకున్నారు.

విజయనగర్‌కాలనీలో..

విజయనగర్‌కాలనీ: బస్తీలు, కాలనీలలో సంక్రాంతి శోభ సంతరించుకుంది. భోగిపండుగను పురస్కరించుకొని సోమవారం చిన్నారులకు భోగిపళ్లు పోసి ఆశీర్వచనం అందజేశారు. ఆసిఫ్‌నగర్ దాయిబాగ్‌లో స్థానికులు భోగిమంటలు వేసి సందడి చేశారు. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలతో స్థానికంగా పండుగ వాతావరణం నెలకొన్నది. యువత గాలిపటాలు ఎగరవేస్తూ ఆనందోత్సవాల మధ్య గడిపారు.



శంకర్‌నగర్‌లో చిన్నారికి భోగిపళ్లు పోస్తున్న దృశ్యం

గుడిమల్కాపూర్‌లో..

సాక్షి, సిటీబ్యూరో: గుడిమల్కాపూర్‌లోని సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో సంక్రాంతితోపాటు ఆ పాఠశాల 45వ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి గణతంత్ర దినోత్సవం రోజు బహుమతుల ప్రదానం చేయనున్నట్లు పాఠశాల ఎస్.జ్యోతి తెలిపారు.



ఆసిఫ్‌నగర్ దాయిబాగ్‌లో..



గుడిమల్కాపూర్‌లో..

నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

గోల్కొండ: విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని షేక్‌పేట్‌లోని జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రమేష్‌రెడ్డి అన్నారు. మోడల్ యునైటెడ్ స్టేట్‌పై సోమవారం కళాశాలలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగానే రిజిస్టర్ చేసుకున్న పలు కళాశాలలు, పాఠశాలల విద్యార్థుల బృందాలు పాల్గొన్నాయి. యునైటెడ్ నేషన్ సమావేశ హాల్ నమూనాను తయారు చేసి విద్యార్థులు తాము ఫలానా ఫలానా దేశాలకు చెందిన రాయబారులమంటూ పరిచయం చేసుకున్నారు. అనంతరం సభ సెక్రటరీ జనరల్‌కు కూడా ఓ కళాశాల విద్యార్థిని నాయకత్వం వహించింది. పలు ప్రపంచ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలు, వాటి నివారణ తదితర విషయాలపై విద్యార్థి బృందాలు ఎంతగానో వివేకంతో చర్చలు జరిపాయి. ఈ కార్యక్రమం కళాశాలకు చెందిన లిటరేరియా క్లావా ఆధ్వర్యంలో జరిగింది.



సందర్శకుల సందడి



చార్మినార్ రోడ్డులో..

చార్మినార్: పాతబస్తీలోని పర్యాటక ప్రాంతాలన్నీ సందర్శకులతో కిటకిటలాడుతున్నాయి. ప్రస్తుతం సంక్రాంతి సెలవు రోజులు కావడంతో చార్మినార్, మక్కా మసీద్, సాలార్జంగ్ మ్యూజియం, చౌమహల్లా ప్యాలెస్, హెచ్ ఇ హెచ్ నిజాం మ్యూజియం తదితర పర్యాటక ప్రాంతాలు పర్యాటకులతో సందడిగా కనిపించాయి. ఓవైపు విద్యాసంస్థలకు సెలవులు ఉండటంతో పాటు సంక్రాంతి పర్వదినాలు కావడంతో సోమవారం పాతబస్తీలో పర్యాటకులు సందడి చేశారు. చిరు వ్యాపారాలు కూడా జోరుగా కొనసాగాయి.

మహా శివరాత్రి జాగరణను ఘనంగా నిర్వహిస్తాం

జియాగూడ: మహా జాగరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని నూతనంగా మరోసారి సమితి అధ్యక్షుడిగా నియమితులైన మాడిశెట్టి సదానందం గుప్తా అన్నారు. సోమవారం రహీంపురాలో మహా శివరాత్రి జాగరణ సేవా సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సదానందం గుప్తా మాట్లాడుతూ..ఈ సారి 13వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నామని ఫిబ్రవరి 26న శివరాత్రి రోజున మహా శివరాత్రి జాగరణ సేవా సమితి ద్వారా భారీ ఎత్తున రహీంపురా సత్తెన్న గల్లి శ్రీ శంకర్‌జీ హనుమాన్‌జీ కల్యాణ మండపంలో ఉంటుందన్నారు. సమితి ప్రధాన కార్యదర్శి ఎస్.రాజన్‌కుమార్, కోశాధికారి దీపావాలే, రాజేందర్ సింగ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.రంజిత్‌కుమార్, అదనపు కోశాధికారి డి.లక్ష్మీనారాయణ వర్మ, వ్యాఖ్యాత వి.మల్లేష్ యాదవ్, సచిన్‌రాజ్ సింగ్, జంగం పాండు, శ్రీనివాసగుప్తా, లక్ష్మీనారాయణ, రాజ్‌కుమార్, రాకేష్ సింగ్, రాజేందర్, సందీప్‌గుప్తా, నరేష్‌గుప్తా, నితిన్‌రాజ్ పాల్గొన్నారు.



మాడిశెట్టి సదానందం గుప్తాను సన్మానిస్తున్న సభ్యులు

మలేషియా ప్రధానిని కలిసిన సాప్ మెడికల్ బృందం



మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో డాక్టర్ షోయబ్ తదితరులు

గోల్కొండ: హైదరాబాద్‌లో డయాలసిస్ రంగంలో తాము అత్యుత్తమ వైద్యం అందించడమే కాక డయాలసిస్‌కు ఉపయోగపడే వైద్య పరికరాలను ఉత్పత్తి చేస్తున్నామని హైదరాబాద్‌కు చెందిన సాప్ మెడికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షోయబ్ అహ్మద్ ఖాన్ అన్నారు. సోమవారం సాప్ మెడికల్స్ ప్రతినిధి బృందం ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంను మలేషియాలో ఆయన కార్యాలయంలో కలిసింది. ఈ సందర్భంగా షోయబ్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వంతో చేస్తున్న ఒప్పందం ప్రకారం సాప్ కిడ్నీ సెంటర్ తెలంగాణలో మొత్తం 9 చోట్ల ప్రభుత్వ దవాఖానాల్లో డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తుందన్నారు. మలేషియా ప్రభుత్వం అనుమతి ఇస్తే అక్కడ కూడా తాము డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన మలేషియా ప్రధానికి వివరించారు. ఈ సందర్భంగా అన్వర్ ఇబ్రహీం మాట్లాడుతూ..మలేషియా ఆరోగ్య విభాగం అధికారులతో చర్చించి త్వరలోనే తాను హైదరాబాద్‌కు ప్రతినిధి బృందాన్ని పంపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాప్ మెడికల్స్ చైర్మన్ డాక్టర్ నియాజ్ అహ్మద్ ఖాన్, డాక్టర్ ఆఖీబ్ అహ్మద్ ఖాన్ తదితరులున్నారు.

వైభవం.. గోదా కల్యాణం

చాంద్రాయణగుట్ట: రక్షాపురంలోని శివాలయంలో సోమవారం గోదా, రంగనాయక స్వామి కల్యాణం వైభవంగా కొనసాగింది. ఆలయ అర్చకులు నేతి మాధవ శర్మ, బాలకృష్ణ, శుక్లాల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కల్యాణాన్ని తిలకించేందుకు మహిళా భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి నిర్వహించిన పల్లకీ సేవ ఊరేగింపుతో స్థానికంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఈఓ శ్రీనివాస్, ఇన్‌చార్జి పార్థసారథి చర్యలు తీసుకున్నారు.

చాంద్రాయణగుట్టలో..

చాంద్రాయణగుట్టలోని స్వయంభూ చెన్నకేశవ స్వామి ఆలయంలో సోమవారం గోదా, రంగనాయక స్వామి కల్యాణం వైభవంగా కొనసాగింది. ఈఓ శివ రుద్రప్ప, ఆలయ కమిటీ చైర్మన్ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో పూజారీ కంజర్ల ప్రతాపాచార్యుల పర్యవేక్షణలో కల్యాణం జరిగింది. పీసీసీ కార్యదర్శి వెంకటేష్ ముదిరాజ్, నాయకులు రాజు ముదిరాజ్, కమిటీ సభ్యులు వందన, విజయలక్ష్మి, శ్రీధర్, శైలేష్ పాల్గొన్నారు.



చెన్నకేశవ స్వామి ఆలయంలో..

18న సమాలోచన కార్యక్రమం

చార్మినార్: ఆది పురుషుడు–ఆది ధర్మం అనే మాదిగల పవిత్ర గ్రంథ ఆవిష్కరణ కోసం సమాలోచన కార్యక్రమాన్ని ఈనెల 18న నిర్వహించనున్నట్లు గ్రంథ రచయిత ప్రొఫెసర్ ఏకు తిరుపతి తెలిపారు. సృష్టిలో మాదిగల విశిష్టత, వారి జీవన ప్రయాణం, సామాజిక స్థితిగతులపై సమాలోచన చేయుటకు ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. అనేక యుగాలలోని యుగపురుషులైన మాదిగలు కలియుగంలో అంటరాని వారిగా అణచివేయడానికి కారణాలతో పాటు మాదిగలపై కుట్రలు వాటికి కారణాలు చర్చించనున్నామన్నారు. ఈ సమాలోచన కార్యక్రమాన్ని కొలనుపాక స్వయంభు ఆది జాంబవ మఠం ట్రస్ట్, సాంస్కృతిక అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించనున్నామన్నారు. ఈనెల 18న మధ్యాహ్నం 2 గంటలకు బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లోని షోయబ్ హాల్‌లో జరిగే ఈ కార్యక్రమానికి మాదిగ కుల సంఘాలు, మేధావులు ఉద్యోగులు, విద్యార్థులు హాజరుకానున్నారన్నారు.

చలో కుంభమేళా బ్రోచర్ ఆవిష్కరణ



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్

సుల్తాన్‌బజార్: కుంభమేళాలో స్నానం ఆచరిస్తే ఎంతో పుణ్యం కలుగుతుందని జాంబాగ్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ అన్నారు. సోమవారం జాంబాగ్‌లో చలో ప్రయాగ్రాజ్ కుంభమేళా బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కుంభమేళా పుష్కరాలకు అక్కడి ప్రభుత్వం సౌకర్యాలను కల్పించిందన్నారు. హైదరాబాద్ నుంచి వెళ్లే భక్తులకు తాము అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. నాయకులు అమర్ సింగ్, రఘు, రాజ్‌కుమార్, రామకృష్ణ, జగపతి, అజ్జు, అరవింద్, నర్సింగ్, రవి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

దేవర కరుణాకర్‌కు ఘన నివాళి



దేవర కరుణాకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గోల్కొండ: జన హృదయ నేత, గుడిమల్కాపూర్ మాజీ కార్పొరేటర్ దివంగత దేవర కరుణాకర్ రెండవ వర్ధంతి సోమవారం గుడిమల్కాపూర్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన సేవలను పలువురు నాయకులు గుర్తు చేసుకున్నారు. అనంతరం వారు దేవర కరుణాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ బీజేపీ డివిజన్ అధ్యక్షుడు దేవర వంశీ మాట్లాడుతూ.. తన తండ్రి అడుగు జాడల్లో ముందుకు సాగుతూ ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేస్తానన్నారు. అనంతరం బల్దియా శానిటేషన్ కార్మికులకు ఆయన దుప్పట్లు పంచిపెట్టారు. అదే విధంగా పునర్జిగూడలో దేవిశంకర్ ఠాగూర్ ఆధ్వర్యంలో దేవర కరుణాకర్ వర్ధంతి నిర్వహించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

గోల్కొండ: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మజ్లిస్ పార్టీ కృషి చేస్తుందని ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. సోమవారం ఆయన టోలిచౌకీ మెరాజ్ కాలనీలోని తన కార్యాలయంలో కార్వాన్ నియోజకవర్గానికి చెందిన వివిధ డివిజన్ల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మజ్లిస్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. మజ్లిస్ ప్రజల పార్టీ అన్న విషయం ప్రతి ఒక్కరికీ తెలుసు అని ప్రజల సమస్యలను వారి వద్దకే వెళ్లి తెలుసుకోవడం తమ పార్టీ ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, టోలిచౌకీ డివిజన్ అధ్యక్షులు హారూన్‌ఫరాన్, మజీద్‌ఖాన్, జాకేర్ తదితరులున్నారు.



మజ్లిస్ నాయకులతో ఎమ్మెల్యే కౌసర్

అన్నదానం

గౌలిపురా: గౌలిపురాలోని మహంకాళి మాతేశ్వరి భారతమాత ఆలయం, కోట మైసమ్మ ఆలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్మనీ కైలాష్ గంగపుత్ర, ఆలయ కమిటీ సలహాదారులు, మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర, ప్రధాన కార్యదర్శి అల్లి మధుసూదన్ గిరి, ఇ.సుమన్ కుమార్, ఉపాధ్యక్షులు బి.వై.శ్రీకాంత్, కోశాధికారి బొడ్డు సాయిబాబా, ఎ.శివచంద్రగిరి, దల్లు శివ, మహేందర్ గిరి, సి.ఎం.ప్రవీణ్ రాజ్, శ్రీకాంత్, చందు పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్‌లో..

అబిడ్స్: గుడిమల్కాపూర్ మార్కెట్ వద్ద కేవీ వసంతమ్మ బృందం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మార్కెట్లో కార్మికులు, హమాలీలు, స్థానిక పేద ప్రజల కోసం వసంతమ్మ ప్రతినెలా అన్నదాన కార్యక్రమం చేపడుతున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తాను నిరంతరం అన్నదానం నిర్వహించి పేదలకు అండగా ఉంటానన్నారు.



గౌలిపురాలో అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు



కేవీ వసంతమ్మ ఆధ్వర్యంలో..

గాలి పటాల పంపిణీ

చాంద్రాయణగుట్ట: సంక్రాంతి పండుగ సందర్భంగా టీపీసీసీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వతాల రాజేందర్ జంగమ్మెట్‌లో సోమవారం చిన్నారులకు గాలి పటాలను పంపిణీ చేశారు. చిన్నారులు గాలి పటాలు ఎగురవేసే సమయంలో ప్రమాదాలు జరగకుండా పెద్దలు అంటిపెట్టుకొని ఉండాలని సూచించారు. ఈ సదర్భంగా ఆయన పాత నగర ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

అబిడ్స్: మంగళ్‌హాట్ మాజీ కార్పొరేటర్, ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్ సింగ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రంతో కూడిన పతంగులను పంపిణీ చేశారు. పరమేశ్వర్ సింగ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పండుగలకు సహకారం అందిస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. జిల్లా అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ పాల్గొన్నారు.



పరమేశ్వర్ సింగ్ ఆధ్వర్యంలో..

జియాగూడ: ప్రతి ఏటా సంక్రాంతి పండుగకు చిన్నారులకు గాలిపటాలను, మాంజాలను అందజేస్తామని జియాగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నరహరిచారి అన్నారు. సోమవారం దుర్గానగర్ ఆయన చిన్నారులకు గాలిపటాలను, మాంజాలను పంపిణీ చేశారు. మంగి కిషోర్ కుమార్, దేవేందర్ సాగర్, హేమంత్, అనిత, అరుణ, సురేంద్ర పాల్గొన్నారు.



గాలి పటాలను పంపిణీ చేస్తున్న పర్వతాల రాజేందర్



గాలిపటాలను అందజేసిన బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు నరహరి చారి